epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : గురువారం-నవంబర్16-2023 పేజీలు : 3

## ఆరేళ్ల తర్వాత తొలిసారి అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన చైనా అధ్యక్షుడు



**టీ మీడియా, నవంబర్ 15, శాన్‌ఫ్రాన్సిస్కో:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చాలా ఏళ్ల తర్వాత అమెరికా పర్యటనకు వెళ్లారు. శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సదస్సుకు యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ అగ్రరాజ్యం వెళ్లారు. మంగళవారం సాయంత్రం ఆయన శాన్‌ఫ్రాన్సిస్కోలో అడుగుపెట్టారు. జిన్‌పింగ్ సుమారు ఆరేళ్ల తర్వాత అమెరికా పర్యటకు వెళ్లడం ఇదే మొదటి సారి. చివరిసారిగా ఆయన 2017లో అగ్రరాజ్యంలో పర్యటించారు. కాగా, జిన్‌పింగ్ ఈ పర్యటనలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సమావేశం కానున్నారు. బుధవారం ఉదయం బైడెన్‌తో జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. ఆ తర్వాత అపెక్ సదస్సుకు హాజరవుతారు. కాగా, ఇద్దరు దేశాధినేతల భేటీలో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, తైవాన్ అంశాలు చర్చకు రానున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు, మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ పోరు నేపథ్యంలో బైడెన్, జిన్‌పింగ్ భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకున్నది. అయితే వీరి భేటీలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అంశం చర్చకు వస్తుందా..? లేదా..? అనే విషయంలో వైట్‌హౌస్ స్పష్టత ఇవ్వలేదు. కాగా, ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది. మరోవైపు డ్రాగన్ దేశం చైనా పాలస్తీనీయులకు మద్దతుగా వ్యాఖ్యలు చేసింది. కాగా, శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే అపెక్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్రమోదీని కూడా బైడెన్ ఆహ్వానించారు.

# పల్నాడుకు కృష్ణమ్మ జలాలు

- బాబు మాటలు నమ్మొద్దు..

ఆయనది మోసం.. వెన్నుపోటే

- సీఎం జగన్



**టీ మీడియా, నవంబర్ 15, పల్నాడు :** తన పద్నాలుగు ఏళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఒక్క మంచి పని చేశారా? మోసం వెన్నుపోట్లతో మళ్ళీ అధికారం కావాలని కోరుతున్నాడుని, త్వరలో మహా సంగ్రామం జరగబోతోందని, ప్రజలు ఒక్కసారి ఆలోచించి..,, మంచి చేసిన ఈ బిడ్డ కావాలా? నమ్మక ద్రోహం చేసే బాబు కావాలో ? నిర్ణయం తీసుకోవాలని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 100 గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందించే వరికపూడి సెల ఎత్తిపోతల పథకానికి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.349.26 కోట్లతో పల్నాడు ప్రజల చిరకాల కలను సాకారం చేసే వరికపూడి సెల ఎత్తిపోతల నిర్మాణానికి మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గంగలకుంట, వజ్రాలపాడు తండాల మధ్య శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. 1,20,000 ఎకరాలకు సాగునీరు, నూరు గ్రామాలకు తాగునీరు లభిస్తుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేక పోయినా ఎన్నికలకు నెల రోజుల ముందు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి వచ్చి టెంకాయ కొట్టారని, కానీ తమ ప్రభుత్వం అటవీశాఖ, అభయారణ్యంలో ఉన్న కారణంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ సంస్థ అనుమతులు, పర్యావరణ శాఖ అనుమతులు వచ్చిన తరువాతే ఈ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టామని సీఎం జగన్ వివరించారు. అప్పటి ప్రభుత్వం టెంకాయ కొట్టిన సమయంలో భూ సేకరణ జరగలేదు, పర్యావరణ శాఖ అనుమతులు లేవు. కేవలం జనాన్ని మోసగించటానికి, అమ్మలను మోసగించటానికి , విద్యార్థులను మోసగించటానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని సీఎం జగన్ అన్నారు. సొంత నియోజకవర్గం కుప్పంలో తాగునీరు ఇవ్వలేని నాయకుడు , కనీసం కుప్పాన్ని డివిజన్గా మార్చలేని నాయకుడు మరో సారి అధికారం ఇవ్వాలని కోరుతున్నారని చంద్రబాబు నాయుడును సీఎం జగన్ ఎద్దేవ చేశారు. త్వరలో మహా సంగ్రామం జరగబోతోందని, మోసం చేసేందుకు, వెన్నుపోట్లు పొడిచేందుకు చంద్రబాబు సిద్ధ పడుతున్నారని సీఎం జగన్ విమర్శించారు. పేదల సాధికారిత కోసం కృషి చేస్తున్నామని, 53 నెలల్లో 2.4 లక్షల కోట్లుపేద కుటుంబాలకు చెందిన అక్కా చెల్లెమ్మలక శాతాలకు చేరాయని, ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. ఇళ్ల స్థలాలు, సంపూర్ణ డీబీటీ, నాన్ డీబీటీ రూ. 1.40 లక్షల కోట్లు వెరశి రూ.4.10 లక్షల కోట్లుతో మంచి చేశాం. కరువు పరిస్థితిలోనూ సంక్షేమ పథకాల్లో వెనుకంజ వేయలేదన్నారు. పేదలు, మహిళల కోసం ఒక్క సంక్షేమ పథకాన్నీ చంద్రబాబు అమలు చేయలేదన్నారు. పౌరుషాల గడ్డ పల్నాడును అభివృద్ధి గడ్డగా మారుస్తామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు, మహిళలకు సాధికారితను సమకూర్చుతున్నామన్నారు. గతం గుర్తు చేసుకొంటే, వరుసగా రెండేళ్లు కోవిడ్ వచ్చినా, ఖర్చులు పెరిగినా, అప్పులు పెరిగినా సాకులు చెప్పలేదు, కష్టకాంలో సంక్షేమం ఆపలేదు. అభివృద్ధి ఆపలేదు. రాబోయే మహాసంగ్రామంలో అందరు ఆలోచన పెంచాలి. మంచి జరుగుద్దా లేదా బేరీజు వేయాలి. గత పాలనో 14 ఏళ్లు సీఎంగా ఉన్నా చంద్రబాబు మంచి చేశానని, మంచి స్కీమ్ చేశానని చెప్పడు. ఎన్నికల్లో మాత్రం అది చేస్తా, ఇది చేస్తా అని చంద్రబాబు మోసం చేస్తాడు, కేజీ బంగారం ఇస్తా, బెంజికారు ఇస్తా అని ఓట్లు అడుగుతున్నారు అని సీఎం జగన్ విమర్శించారు. అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తానన్నట్టు చంద్రబాబు మోసం చేస్తారని సీఎం జగన్ అన్నారు. పొదుపు సంఘాల రుణాల మాఫీ చేస్తానని హామీ బాబు ఇచ్చాడు, అక్క చెల్లెమ్మలను అప్పు పాలు చేసిన ఈ బాబు ఆసరా, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, 30 లక్షల ఇళ్ల స్థలాకు పట్టాలు ఇచ్చాడా? ఆయన చేస్తానంటే నమ్మగలమా? అని సీఎం జగన్ ప్రశ్నించారు.

# కాయ్ రాజా.. కాయ్



- తెలంగాణలో ఎన్నికలు. -పక్క రాష్ట్రాల్లో బెట్టింగ్

-కోట్లు కుమ్మరిస్తున్న బెట్టింగ్ రా యుళ్ళు

**టి మీడియా, నవంబర్ 15, హైద్రాబాద్ :** తెలంగాణలో పోలింగ్ సర్వత్రా ఉత్కంఠగా మారింది. దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో బెట్టింగ్ కూడా జోరుగా జరుగుతోంది. తెలంగాణలో ఎన్నికల వేళ ఏపీలో బెట్టింగ్ జోరు మొదలయ్యింది.. ఎవరు అధికారంలోకి వస్తారు%ొా%తరువాత స్థానాలలో ఎవరు ఉంటారు.. అనే దాని పై కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయనే సమాచారం అందుతోంది%ొా%పోలింగ్ దగ్గర పడుతున్న వేళ అధికార బి ఆర్ స్ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రచార జోరును మరింత వేగవంతం చేయగా.. బెట్టింగ్ రాయుళ్లు కూడా అదే తరహా హుషారుతో బెట్టింగులకు పాల్పడుతున్నారు%ొా%.ఇదిలా ఉంటే ఎన్నికల కోడ్ అమలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి దాకా సుమారుగా రూ.500 కోట్లకు పైగా నగదును సీజ్ చేశారు అధికారులు%ొా%అయితే పోలింగ్ సమయం దగ్గర పడడంతో తెలంగాణ ఎన్నికలపైనే అందరి ఫోకస్ నెలకొంది.

పోలింగ్ సమయం సమీపిస్తున్న వేళ బెట్టింగ్ రాయుళ్ల జోష్ మొదలయ్యింది. తెలంగాణలో అధికారంలోకి ఎవరు వస్తారు..? అనే దానిపై ఏపీ లో కూడా విపరీతంగా బెట్టింగ్స్ పెడుతున్నారు.. కర్ణాటక ఫలితాల తరువాత కాంగ్రెస్ లో జోష్ రావడంతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పెద్ద ఎత్తున పందెం కాస్తున్నారు బెట్టింగ్ రాయుళ్లు.. కేవలం హైదరాబాద్ లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తెలంగాణ ఎన్నికల ఫలితాలపై హెూరాహెూరీ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు.. ఈ బెట్టింగ్ బిజినెస్ సుమారుగా రూ. 2 నుండి 3 వేల కోట్ల రూపాయల వరకు చేతులు మారే అవకాశం ఉందని సమాచారం.. బెట్టింగ్‌లలో



తెలంగాణ నెక్స్ట్ సీఎం ఎవరు..? తరువాత స్థానాల్లో ఎవరు ఉంటారు..? నియోజకవర్గ స్థాయిలో ఎవరు గెలుస్తారు..? మెజార్టీ ఓట్లు ఎవరికి వస్తాయి.. అని వివిధ రకాలుగా బెట్టింగులు పెడుతున్నారు నిర్వాహకులు%ొా% ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయలను సీజ్ ను చేసిన అధికారులు.. ప్రస్తుతం బెట్టింగ్ రాయుళ్ల పై కూడా ఫోకస్ పెట్టారు



## రాష్ట్రమంతా పింక్ వేవ్.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

- ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, నవంబర్ 15, బోధన్ :** రాష్ట్రమంతా పింక్ వేవ్ కనిపిస్తోందని, మూడో సారి సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి దక్షిణాదిన తొలిసారి హ్యాట్రిక్ సాధించి రికార్డు సృష్టిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజలు గర్వంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలన్న ఆశతో ఉన్నారని పేర్కొన్నారు. బోధన్ ప్రజా ఆశీర్వాద సభలో కవిత పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంటే అభివృద్ధికి గుర్తు. కేసీఆర్ అంటే ప్రేమకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమానికి బయలుదేరినప్పుడు ఇదే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అందరూ పిడికిలి ఎత్తి ఉద్యమం చేస్తున్నప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బందూక్ పట్టుకొని ప్రజల మీదకి పచ్చిన విషయాన్ని మరిచిపోతారా అని అడిగారు. రైతుబంధును రైతులకు బిచ్చమేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, పెన్షన్లు, బీమా వృథాగా ఇస్తున్నామని కూడా అంటున్నారు. అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారంతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రేపు పొరపాటున అధికారంలోకి వస్తే కనీసం ప్రజలను పట్టించుకుంటారా అన్నది ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ అంటే ఆత్మీయత అని, కాంగ్రెస్ పార్టీ అంటే అహంకారం అని తెలిపారు. గ్రామల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించాలని కోరారు. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గతంలో సాగునీటి శాఖ మంత్రిగా పనిచేసినా కూడా ఒక్క చెరువును మరమ్మత్తు చేయలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ నిజాం సాగర్ కాలువల ఆధునీకరణకు కృషి చేశారని, ఎన్నో చెరువులను బాగు చేసుకున్నామని, చివరి ఆయకట్టుకు కూడా నీళ్లు పచ్చేలా పని చేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు బోధన్‌ను బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన మండల విద్యార్థి

**టీ మీడియా, నవంబర్ 15, జన్నారం:** రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్టు మండల విద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 8 రోజున చెన్నూరు మండలంలోని హస్నాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో జోనల్ స్థాయి అండర్ 14 బాలుర వాలీబాల్ పోటీలు జరిగినవని అందులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కుంట సుశాంత్, అత్యంత ప్రతిభ కనబరిచి మహబూబ్ నగర్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీ కావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్, పిడి ఎండి యాకుబ్, సత్యనారాయణ, ఓం ప్రకాష్, చందూలాల్, సరూపారాణి, సదానందం, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు శత్రువు కాంగ్రెస్సే

కాంగ్రెస్ గెలిస్తే.. ధరణి బంగాళాఖాతానికి..

రైతులు అరేబియా సముద్రానికి..

- సీఎం కేసీఆర్

**టీ మీడియా, నవంబర్ 15, బోధన్ :** నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మూడోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తున్నాం. ఈ దేశంలో ఇంకా కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు. ఇంకా కూడా కులం, మతం పేరిట కొట్లాటలు, పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి జరుగుతుంది. దీనికి కారణం ఏంటంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాకపోవడం. ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయి. మనం కూడా అలా బాగుపడాల్సిన అవసరం ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయ స్థిరీకరణ చేయాలని బీఆర్ఎస్ ఐదారు పనులు చేసింది. నీటి తిరువా రద్దు చేశాం. నీళ్లకు ట్యాక్స్ లేదు ఇప్పుడు. 24 గంటల కరెంట్ ఫ్రీగా ఇస్తున్నాం. రైతుబంధు పథకం పెట్టుబడి సాయం చేస్తున్నాం. రైతు చనిపోతే వారంలోపే రూ. 5 లక్షలు వచ్చేలా బీమా సదుపాయం కల్పించాం. మీ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం.. మీ ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. ఇలాంటి పథకాలు మహారాష్ట్రలో ఉన్నాయా..? బిలోలి, ధర్మాబాద్ మీ పక్కకే ఉన్నాయి కాదా..? మహారాష్ట్రకు వచ్చి పార్టీ అన్న పెట్టు.. లేదంటే మా ధర్మాబాద్ తాలుకా తెలంగాణలో కలపుమని అక్కడి నాయకులు అడుగుతున్నారు. మనం ఎంతో కొంత మంచిగా ఉన్నాం కాబట్టే వాళ్లు కలుస్తామని అంటున్నారు. బాగా లేకపోతే ఎందుకు వస్తారు. కర్ణాటకలో లేవు.. ఈ పథకాలు ఇండియాలో కూడా ఎక్కడా లేవు. 50 ఏండ్ల కాంగ్రెస్ రాజ్యంలో రైతులు అంజుమాన్ అప్పులు కట్టకపోతే తలుపులు ఊడపీక్కపోయారు.. కానీ రైతుబంధు గురించి ఆలోచించలేదు అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. రైతుబంధు, రైతుబీమా డబ్బులు నేరుగా మీ ఖాతాల్లో పడుతున్నాయి. మరి ధరణి తీసేస్తే.. ఈ డబ్బులు ఎలా వస్తాయనేది ఆలోచించాలి. ధరణి ఎత్తేస్తే మళ్లీ దళారుల రాజ్యం, లంచాల రాజ్యం వస్తది. ధరణి తీసేస్తే రైతాంగానికి పెద్ద దెబ్బ.. ప్రమాదం. కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లా అదే బ్రోకర్ల రాజ్యం.. ఊరికి నలుగురు పైరవీకారులు, మండలంలో నలుగురు పైరవీకారులు వస్తరు. పాత రిజిస్ట్రేషన్ సిస్టం వస్తది. షకీల్ గెలిస్తే ధరణి ఉంటది. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి రైతులు అరేబియా సముద్రానికి అంతే కదా.. ఈ ఒక్క మాట చాలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి తెలంగాణ రైతులు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు. గంపగుత్తగా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి. కేసీఆర్ చెప్పిన మాటలను నలుగురు రైతులను పోగేసి చర్చ పెట్టండి. అప్పుడు నిజనిజాలు తేల్చండి. గుడ్డిగా ఓట్లు వేయొద్దు అని కేసీఆర్ సూచించారు.



# బిఆర్ఎస్ వెంటే ప్రజలంతా

- నిత్యం చేరుతున్న చేరికలు నిదర్శనం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :** పని చేసే నాయకుడి, బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట ప్రజలంతా ఎప్పటికి ఉంటారని అందుకు నిత్యం పార్టీలో చేరుతున్న చేరికలు అందుకు నిదర్శనం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మండలం రాజాపేట గ్రామం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజనగరం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎం నాగిరెడ్డి, ఎం సత్యనారాయణ రెడ్డి, ఏం రాజ మహేందర్ రెడ్డి, ఎం శ్రీకాంత్ రెడ్డి, రాములు వీరితోపాటు కాఫీ తాండ నుంచి 34 మంది రాజపేట గ్రామంలో 30 మంది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లో పార్టీలో చేరారు. గడిచిన 5 ఏండ్ల కాలంలో భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని వేగవంతంగా పనులు చేసి మీ కండ్ల ముందు పెట్టాను ఇక మీ వంతు మీరు ఎంత మెజారిటీ ఇచ్చి గెలిపిస్తారో అంతే వేగంగా పనులు చేయడం నా వంతు అని మంత్రి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏను రెడ్డి, సీనియర్ నాయకులు ఏం సుదర్శన్ రెడ్డి, ఏం లోకారెడ్డి, గొడుగు ఎల్లయ్య, గొడుగు పెంటయ్య, తప్ప అశోక్ ,సంపత్ కుమార్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సతీష్ శిలా రెడ్డి, కొట్టం శ్రీనివాస్ రెడ్డి, రాజపేట, గ్రామ ఉపసర్పంచ్ సెవ్య నాయక్, ఠాకూర్ నాయక్, పప్పి తాండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మండలం నుంచి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి , జిల్లా పార్టీ శిక్షణ తరగతుల కన్వీనర్ జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పెండ్యం కురుమూర్తి యాదవ్, జి రాములయ్య, వనపర్తి రవి ప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సవాయిగూడెం వీరంతా పాల్గొనడం జరిగింది. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ, సింగల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, మండల యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల రాము పాల్గొన్నారు.



## బీఅర్ఎస్ ఇంటింటి ప్రచారం

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలంగాణ గవర్నమెంట్ 400 కే సిలిండర్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం అమలు చేయడం జరుగుతున్నది మహిళలు గాని ఎవరైనా సరే కారు గుర్తుకు ఓటు వేసి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ శ్రీధర్ కౌన్సిలర్, పెండెం నాగన్న యాదవ్ , కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.





## 150 కోట్ల మంది భారతీయలు చూపు కామారెడ్డి వైపే..

- చారిత్రాత్మక తీర్పు ఇవ్వండి

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 15, కామారెడ్డి :** 150 కోట్ల మంది కామారెడ్డి వైపు చూస్తున్నారని, కామారెడ్డి ఎన్నికల తీర్పు భారత దేశ చరిత్రలో గొప్ప తీర్పుగా నిలవాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోరారు. కామారెడ్డిలో జరిగిన ఎన్నికల కాంగ్రెస్ సభలో మాట్లాడుతూ, పది సంవత్సరాలు కష్టాలు పడ్డామని, కేసీఆర్‌కు తిరిగి చెల్లించే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచం మొత్తం కామారెడ్డి వైపు చూస్తోంది. ఎమ్మెల్యేగా ఎక్కడైనా గెలుస్త కానీ కేసీఆర్‌కు బుద్ధి చెప్పడానికి కామారెడ్డికి వచ్చిన. కామారెడ్డి రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. కర్ణాటకలో గెలిచినట్లుగానే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోనూ జెండా ఎగురవేస్తుంది.. 'డబ్బు, మద్యంతో ప్రజలను మభ్యపెట్టి గెలవాలనుకుంటున్నాడు కేసీఆర్. తెలంగాణలో ఉచిత కరెంట్, మైనార్టీలకు రిజర్వేషన్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మనతో లేరు కానీ ఆయన హయాంలో 12 వేల కోట్ల రూపాయల కరెంటు బకాయిల రద్దు చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ , ఉచిత కరెంట్, మిషన్ కాకతీయ, మేడిగడ్డ, పాలమూరు ప్రాజెక్టు గురించి కేసీఆర్ మాట్లాడతలేడు అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 24 గంటల ఉచిత విద్యుత్‌పై కామారెడ్డి చౌరస్తాలో చర్చకు సిద్ధమని,. తెలంగాణలో 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే అటు కొడంగల్‌లో, ఇటు కామారెడ్డిలో నేను నామినేషన్ ఉపసంహరించుకుంటానని మరోసారి తేల్చి చెప్పారు టిపిసిసి చీఫ్.. నేడు 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణకు టైం ఉంది. లాగ్‌బుక్‌లు తీసుకుని కామారెడ్డికి రా' అని రేవంత్ సవాల్ విసిరారు.

## బామ్నోలి భూసేకరణ అక్రమాలపై నివేదికను పంపిన కేజ్రీవాల్

**టీ మీడియా, నవంబర్ 15, న్యూఢిల్లీ :** బామ్నోలి భూ సేకరణ వ్యవహారంలో విజిలెన్స్ మంత్రి నివేదికను ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు పంపినట్లు సంబంధిత వర్గాలు బుధవారం తెలిపాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్‌కు నేరంలో భాగం ఉందని పేర్కొంటూ విజిలెన్స్ మినిస్టర్ అతిషి ఈ నివేదికను కేజ్రీవాల్‌కు సమర్పించారు. పశ్చిమ ఢిల్లీలోని బామ్నోలి గ్రామంలో 19 ఎకరాల భూ సేకరణలో అవినీతికి పాల్పడినట్లు వెల్లడించారు. ఈ నివేదికను సిబిఐ, ఇడికి పంపాలని విజిలెన్స్ మంత్రిని కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. భూసేకరణగాను గ్రామస్తులకు ఇచ్చే పరిహారాన్ని రూ. 41 కోట్ల నుండి రూ. 343 కోట్లకు పెంచింది కానీ అనవసర ప్రయోజనాల స్థాయి రూ. 897 కోట్లు ఉందని నివేదిక పేర్కొంది. బామ్నోలిలో లబ్ధి పొందిన భూ యజమానులకు బంధువైన వ్యక్తి ద్వారా చీఫ్ సెక్రటరీ కుమారుడికి ఉద్యోగం ఇచ్చారనే ఫిర్యాదుపై ఈనివేదిక వెలుగులోకి వచ్చింది.



## సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :**



ఎన్నికల నిర్వహణకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లు సరిచూసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఎస్ఐ లను ఆదేశించారు. బుధవారం ఉదయం ఘనపూర్, పెద్దమందడి కొత్తకోట మండలాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించినారు. నవంబర్ 30 న జరిగే వనపర్తి అసెంబ్లీ పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరగడానికి చేపట్టాల్సిన చర్యల పై దిశా నిర్దేశం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలని సంబంధిత సిఐ ని, ఎస్ఐ లను ఎస్పీ ఆదేశించారు. తాగు నీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలతో పాటు సి.సి. కెమెరాలు అమర్చడానికి అనువైన ప్రదేశం, దాని భద్రత వంటి అంశాలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కొత్తకోట సిఐ శ్రీనివాసరెడ్డి, ఘనపూర్ ఎస్సై శ్రీహరి, పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి ని గెలిపించి అభివృద్ధికి సహకరించండి

**- రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :**



అభివృద్ధికి పట్టంకట్టి , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, శ్రీరంగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం, రైతుల కోసం రైతు బీమా, రుణమాఫీ, రైతుబంధు ,దళిత బంధు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రతి గ్రామపంచాయతీ బీటీ రోడ్డు, తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని , వచ్చి అసెంబ్లీ ఎన్నికలలో నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పలువురు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, సర్పంచ్ వినీల రాణి,సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు, కర్రే స్వామి, సాయినాథ్, వైసిపి పేరు మహేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాలకృష్ణయ్య జన్మదిన వేడుకలు

**- డాక్టర్ భూపేష్ కుమార్**

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :**

స్వాతంత్ర సమర యోధుడు ప్రజా డాక్టర్ వనపర్తి మాజీ శాసన సభ్యుడు, మునిసిపల్ చైర్మెన్ డా బాలకృష్ణయ్య 99వ జన్మదిన వేడుకలు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వారి హాస్పిటల్ బ్రాహ్మణ వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టి మెంబర్ గంధం నాగరాజు సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అయన కుమారుడు డాక్టర్ భూపేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టరు బామ్మర్ది కృష్ణయ్య సోదరుడు దమోహన్ సింగ్, ఆత్మీయ బంధువులు సర్దార్ కార్ల్, కడుకుంట్ల సుధాకర్ చారి, పోస్టల్ శ్రీనివాస్, గోపాల్ దేశావు , మాజీ కౌన్సిలర్ గంధం బాలపీరు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్ద రాజు, మాజీ కౌన్సలర్ చుక్కరాజు, సీనియర్ జర్నలిస్టు, బాలకృష్ణ, మోడెంగ భద్ర శేఖర్ కడుకుంట్ల తిరుపతయ్య,అమ్మా మషాం బంధువులు పాల్గొన్నారు ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ బాలకృష్ణయ్య విశిష్ట, నిస్వార్థ అంకిత వైద్య , విద్య సేవలను పలు విదాల కొనియాడారు. విద్య వైద్యంతో పాటు డాక్టరు బాలకిష్టయ్య సామాజిక సేవలు అందించిన అద్భుత సేవలను కొనియాడారు. డాక్టర్ బాలకృష్ణయ్య చేసిన సేవలు ముందు తరాల వారికి తెలియజేయడానికి వైద్య కళాశాలకు వారి పేరును పెట్టాలని అందరు తీర్మానం చేశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం 100వ జయంతి ఘనంగా నిర్వహించాలని తెలిపారు. లక్షల మంది వీధ్యా, వుద్యోగ కాల్పనికుడు, సంఘుసంస్కర అయిన డాక్టర్ బాలకృష్ణయ్య సేవలను సమాజాక ముందుతరాల వారికి తెలియపర్చడానికి మెడికల్ కళాశాలకు ఆయన పేరు పెట్టాలన అందరు ఏకగ్రీవ తీర్మాణం చేశారు.



## మోజెర్ల,మద్దిగట్ల లో బిజెపి ఎన్నికల ప్రచారం పాలుగోన్నా అరుణమ్మ

**టీమీడియా, నవంబర్ 15, పెద్దమందడి:** పెద్దమందడి మండలం, మద్దిగట్ల, మోజెర్ల గ్రామాల్లో వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి, తల్లి అరుణ ఈ రెండు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ..గత 4 సంహాత్సరాలకు పైగా వనపర్తి నియోజకవర్గం లో, పర్యటిస్తూ, అనునిత్యం, ప్రజాక్షేత్రంలో ఉంటూ, ప్రజలకు తన సర్వస్వాన్ని అర్పించిన అనుజ్ఞ రెడ్డి బిజెపి నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించి నామినేషన్ వేసిన విషయం మనందరికీ విదితమే. వనపర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డికి మీ మద్దతునిస్తూ,అధిష్టానం బలపరిచిన బిజెపి గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించ గలరని బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, బీసీ బంధువులకు, శ్రేయోభిలాషులకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు, మండలాల వారీగా గ్రామాల వారీగా పేరుపేరునా బిజెపి గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మనవి. ఈ కార్యక్రమం లో స్వాతి అనుజ్ఞ రెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అశ్విని రాధా, సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, బిజెవైఎమ్ మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, మోజర్ల బూత్ అధ్యక్షుడు రవి, మద్దిగట్ల బూత్ అధ్యక్షుడు వెంకటయ్య, జనసేన మండలాధ్యక్షుడు అనిల్, రాము నరేష్(రిపోర్టర్), రవి, తదితరులు పాలుగోన్నారు.

# పేదల ప్రభుత్వం కు మరోసారి అవకాశం కల్పించాలి

**టీ మీడియా, నవంబర్ 15, ఖిల్లా ఘనపురం:** మంత్రి నిరంజన్ రెడ్డి తోనే వెంకటాంపల్లి అభివృద్ధి పథంలో మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష ఉమ్మడి పాలనలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం ను చూసి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు అవుతూనే ప్రజల కష్టాలు తీరుతాయాని నమ్మి ఉద్యమ నాయకుడి వెంట అడుగులు వేసి ఉమ్మడి జిల్లాలో తొలి జెండాను ఎత్తుకున్న నాయకుడు ప్రస్తుత మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నియోజకవర్గం లో, రాష్టంలో పేదల ప్రభుత్వంకు మరోసారి అవకాశం కల్పించాలని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష ప్రజలను కోరారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్తూ.. నియోజకవర్గంలో వెంకటంపల్లి లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ 27 లక్షల 50 వెలతో ఖిల్లా గణపురం నుంచి వెంకటంపల్లి వరకు బీటీ రెన్యూవల్ రోడ్డు, వెంకటం పల్లి నుండి కమలోద్దినపూర్ వరకు రూ 39 లక్షలతో బీటీ రెన్యూవల్ రోడ్డు, ఎస్సీ యాదవ సాగర కమ్యూనిటీ హాల్ తో పాటు భవన యూత్ నిర్మాణాన్ని నిర్మించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. రూ 43లక్షల 60 వెలతో 11 సీసీ రోడ్డు పనులు, రూ 45 లక్షల 99 వెలతో మిషన్ భగీరథ పనులు చేపట్టి 275 నల్లా కనెక్షన్ల ద్వారా మంచి నీటిని



అందిస్తున్నామని ఆమె వివరించారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి భారి మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట వెంకటం పల్లి గ్రామ సర్పంచ్ అరుణ సురేందర్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి ఎంపిటిసి లావణ్య పురుషోత్తం ఎంపీపీ కృష్ణ నాయక్ జడ్పిటిసి సామ్యా నాయక రాష్ట్ర ఆయిల్ ఫారం డైరెక్టర్ లక్ష్మారెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి యువజన నాయకులు నారాయణ దాస్ కిట్టు చిన్న ఆంజనేయులు గౌడ్ శరత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కందురు లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట శ్రీహరి**

**టీ మీడియా, నవంబర్ 15, అడ్డాకుల:**



అడ్డాకుల మండలం, కందురు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ని హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీ తో గెలిపించాలని అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తోట శ్రీహరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు తప్పకుండ అమలు చేస్తామని, మహాలక్ష్మి పథకం, మహిళలకు ప్రతి నెల రూ,2500/-, కేవలం రూ,500/- కె వంట గ్యాస్ సీలిండర్, ఆర్ టీ సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం. రైతు భరోసా పథకం, వ్యవసాయ కూలీలకు రూ,12.000/-, వరి పంటకు క్వింటాలుకు రూ,500/-బోనస్, ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు పథకం, ఇళ్లులేని వారికీ, ఇంటి స్థలం, నిర్మాణం కోసం 5 లక్షలు మంజూరు, ఉద్యమ కారులకు 250 చ. గ ఇంటి స్థలం, విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, అలాగే, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బి డి కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ప్రతి నెల రూ,4000/- పెన్షన్ ఇస్తామని ఓటర్లకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

# ఘనంగా ప్రజా డా. బాల కృష్ణయ్య బిర్సాముండా జయంతి

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రజా డాక్టర్ బాలకృష్ణయ్య 99వ జయంతిని, గిరిజన తొలి పోరాట యోధుడు బిర్సా ముండా 148వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ మాట్లాడుతూ.. డాక్టర్ బాల కృష్ణయ్య. మహా మనిషి కారణజన్ముడు పేదల పెన్నిధి ప్రజా డాక్టర్ ని స్వార్థపరుడు ప్రజల మనిషి ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ లభించాలని తపించిన యోధుడు డాక్టర్ బాలకృష్ణయ్య వనపర్తి సంస్థానంలో వెనుకబడిన తరగతులలో మొదటి ప్రజా డాక్టర్, ఆయన రజాకార్ల దౌర్జన్యాలను నిజాం ఆగడాలను సంస్థానాధీశుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర సమర యోధుడు గ్రంథాలయ ఉద్యమ నాయకుడు బాలకృష్ణయ్య. వనపర్తి సర్పంచిగా, మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా ఎన్నికై వనపర్తి ని విద్యాపర్తి గా మార్చిన విజ్ఞాని, సమాజంలోని అనగారిన వర్గాలు బడుగు బలహీనవర్గాలు మైనారిటీలు రైతులు కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన యోధుడు .ప్రజల నాడి తెలిసిన ప్రజా డాక్టర్ పట్టుదల ఉన్న నాయకుడిగా ప్రతిభాశాలిగా ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో నిలిచిన ప్రజాబంధు ఆయన. డాక్టరు బాలకృష్ణయ్య బీసీ వెల్ఫేర్ చైర్మన్ గా ఆర్టీసీ గోల్కొండ చైర్మన్ గా అసెంబ్లీ హౌస్ కమిటీ చైర్మన్ గా ఎన్నో పదవులను నిర్వహించిన నిత్యం ప్రజల హృదయాలలో ఉన్నటువంటి స్ఫూర్తి ఆయన. శ్రీ శ్రీ ని సన్మానం చేసి వనపర్తి క్యాతి ని పెంచిన అభ్యుదయవాది బాలకృష్ణయ్య. ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. బిర్సా ముండా భారతీయ ఆదివాసీ ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా బీహార్ జార?ండ్ రాష్ట్రాల ఆదివాసీ ముండా రాజ్య స్థాపన కోసం సాయుధ పోరాట విప్లవ పోరాట యోధుడు. బ్రిటిష్ పాలకులను తరిమివేయడానికి బీహార్ గిరిజన ప్రాంతాలలోని కొండల్లో విప్లవోద్యమాన్ని ప్రారంభించి, భూమికోసం భుక్తి కోసం ఆదివాసీల హక్కుల కోసం స్వయం పాలన కావాలని నినాదంతో బ్రిటిష్ పాలనను అంతం చేయడమే లక్ష్యంగా ఉద్యమించిన ఉద్యమ కెరటం బిర్సా ముండా. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, గంధం నాగరాజు జిల్లా ఎస్సీ ఎస్టీ మార్నింగ్ కమిటీ సభ్యుడు, పరమేశ్వర చారి,విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడుబాలేమియా, జిల్లా ముస్లింమైనార్టీ సంఘం నాయకుడు,పానుగంటి ఏసోప్,దళిత సంఘాల నాయకుడు గంధం ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఎస్పీ మైలేజ్ పెరుగుతుందా

**- రోజు రోజుకి భారీగా పార్టీలోకి చేరికలు**



**టీ మీడియా, నవంబర్ 15, అడ్డాకుల:** దేవరకద్ర నియోజకవర్గం లోని ప్రతి రోజు పార్టీ లోకి చేరికలు.. పార్టీ లో చేరికలతో నూతన ఉత్సహం తో బిఎస్పి దేవరకద్ర కమిటీ. దేవరకద్ర నియోజకవర్గం లో బహుజన సమాజ్ పార్టీ గెలుపు పై రోజు రోజు కి పెరుగుతుందా అన్న గుసగుసలు భారీగా వినిపిస్తున్నాయి.ఏ పది మంది ఒకచోట చేరిన బిఎస్పిలో జోరుగా వలసలు, చేరికలు జరుగుతుండడంతో అ పార్టీ నియోజకవర్గం లో పూర్తిగా పట్టు సాధిస్తున్నది అని చర్చించు కుంటున్నారు. ఒకప్పుడు తెరాస, కాంగ్రెస్ అనుకున్న తరుణంలో, ఈ ఎన్నికల్లో బిఎస్పి కూడా గట్టి ఫోటీ ఇస్తున్నాదని బహిరంగాను చర్చించు కుంటున్నారు.

**జోరుగా వలసలు చేరికలు :**

బిఎస్పి అసెంబ్లీ అభ్యర్థి బసిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రజల్లోకి వచ్చిన నాటినుండి, ఇటీవల మధునాపూర్ లో 100 మంది పార్టీలో చేరినారు. అలాగే తుంకినిపూర్ గ్రామంలో 25 మంది పార్టీలోకి జాయిన్ అయ్యారు. లాల్కోట గ్రామంలో 50 మంది మహిళలు బిఎస్పి పార్టీలో జాయిన్ అయ్యారు. ప్రచారం మొదట స్లో ఉన్నా.. క్రమేపి రోజు రోజుకి పుంజుకుంటున్నది. పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో లో అంశాలు నచ్చి చేరికలు కూడా, జరుగుతుండడంతో సంతోష్ రెడ్డి చేరికల పై దృష్టి సారించారు. ఇంకా అక్కడక్కడ చేరికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజల్లోకి, ప్రచారం లో డాక్టర్, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతం లో పెరిగి, ప్రభుత్వ స్కూల్లో చదువుకొని, దేశ రక్షణాకై, మరోవైపు 9ఏళ్ళు గురుకుల సెక్రటరీ గా పనిచేసి, ఏటా కేవలం వెయ్యి కోట్లతో సుమారు పది లక్షల మందిని గొప్పగా తీర్చిదిద్ది, అరున్నర సంహత్సరాల ప్రభుత్వ సర్వీస్ కాలం మిగిలి ఉండగానే, పోలీస్ ఆఫీసర్ ఉద్యోగానికి రాజీనామా ఎందుకు చేశారు..? ప్రజలను బానిసలుగా చూడడం ఇష్టంలేక, చైతన్య వంతులుగా తీర్చి దిద్దడం కొరకు ఈరోజు రాజకీయాల్లోకి వచ్చాడు అంటూ ప్రచారం మొదలు సామాన్య ప్రజల నుండి మంచి విశేష మార్పు వచ్చింది.

# అభివృద్ధి చేశా నన్ను గెలిపించే బాధ్యత మీదే

**- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 15, పెద్దవందడి :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వెలటూరు గ్రామానికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి వస్తున్నారని పూలమాలతో ఘన స్వాగతం పలికారు ప్రచారం అనంతరం, అక్కడికి వచ్చిన ఆశేష దజ నవహినికి ప్రజలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిరంజన్ రెడ్డి సానుకూలంగా సమాధానం చెప్పారు. సింగరేడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయం న ఇంటింటికి వస్తారు, ఎన్నికల అయిపోయిన తర్వాత, తిరిగి అయిదు ఏళ్లకు వస్తారు,, అలాంటి వారిని అస్సలు నమ్మవద్దు అని అన్నారు. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మీకు ఏ సహాయం కావాలన్నా, నేను మీకు ప్రజా సేవ చెయ్యడానికి మీకు అందుబాటులో ఉంటాను. ఈసారి ఎన్నికల్లో కార్ గుర్తు పై ఓటు వేసి నన్ను అత్యదదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు పి.జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ కె. రఘుపతి రెడ్డి, మొగిలి సత్య రెడ్డి, గ్రామ రైతు బంద్ అధ్యక్షులు జి.రఘువర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసి సాకే వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ నాయకులు చిత్తూరు కృష్ణారెడ్డి, గొంది భాస్కర్ రెడ్డి, డిఎస్ మహేష్, ఉద్యమ కారుడు మలక్ సురేష్, సాంబ యాదయ్య, దండు నరేష్, డి.శేఖర్, దండు చిట్టి, తదితరులు పాలుగోన్నారు.

## కాయ్ రాజా కాయ్

మొదటిపేజీ తరువాయి

అధికారం లోకి %దీ=చా% వస్తుంది.. అని విపరీతంగా బెట్టింగ్స్ కొంత మంది పెట్టగా%ొా% మరి కొంత మంది కాంగ్రెస్ వస్తుంది అని బెట్టింగ్స్ కాస్తున్నారు%ొా%ఇక హైదరాబాద్ లోని ఎక్కువ ఓట్లు ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం పై కూడా బెట్టింగ్ రాయుళ్లు పందాలు పెడుతున్నారు%ొా%అరికపూడి గాంధీ ఒడిపోతారు.. అని ఎక్కువ స్థాయి లో డబ్బులు పెడుతున్నట్టుగా సమాచారం.. ఇక అనుకూలంగా ఉన్న వ్యక్తులు గెలుస్తారంటూ ఎవరికివారు పందాలకు దిగుతున్నారు. ఈ విధంగా న్నాయకుల పై కాసుల వర్షం కురిపిస్తున్నారు%ొా%మరోవైపు, గ్రేటర్ హైదరాబాద్ లో కీలకంగా ఉన్న నియోజకవర్గాలు శేరిలింగంపల్లి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, %శ్రీఎ% నగర్, ఉప్పల్ నియోజకవర్గాలపై ఎక్కువ బెట్టింగ్ లు నిర్వహిస్తున్నట్లు సమాచారం.. ఇక జిల్లాల వారిగా కొడంగల్, దుబ్బాక, కామారెడ్డి%ొా%ప్రాంతాలపై మరింత బెట్టింగ్ పెట్టేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు పందెం రాయుళ్లు%ొా%దీంతో తెలంగాణ పోలింగ్ సమయం దగ్గర పడడంతో కేవలం రాష్ట్రంలో కాకుండా పక్క రాష్ట్రాల్లోనూ బెట్టింగుల జోరు ఊపందుకుంటోంది. దీంతో పోలీసులు మరింత కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారు. బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై మరింత ఫోకస్ పెట్టారు.. బెట్టింగ్స్ కు పాల్పడే వారిపై నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.



## కాంగ్రెస్‌ను సాగనంపితేనే అభివృద్ధి సాధ్యం

**- యోగి ఆదిత్యానాథ్**

**టీ మీడియా, నవంబర్ 15, భోపాల్ :**

కాంగ్రెస్ హయాంలో దేశంలో ఉగ్రవాదం, తీవ్రవాదం, అవినీతి, వేర్పాటువాదం, నిరుద్యోగం, కరువు పెచ్చరిల్లాయని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ ఆరోపించారు. చింద్వారా వంటి సంపన్న ప్రాంతంలో అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుందని విమర్శలు గుప్పించారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యోగి కాంగ్రెస్ లక్ష్యంగా విరుచుకుపడ్డారు. గత 9 ఏండ్లుగా మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని పరిస్థితులను చక్కదిద్దిందని అన్నారు. కాంగ్రెస్‌ను ఎంత త్వరగా వదిలించుకుంటే రాష్ట్రంలో అభివృద్ధి అంత వేగంగా పరుగులు పెడుతుందని యోగి ఆదిత్యానాథ్ పిలుపు ఇచ్చారు. చింద్వారాలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ 40 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మధ్యప్రదేశ్‌లో అభివృద్ధిలో వెనుకపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు చింద్వారా అభివృద్ధిని పక్కనపెట్టి తమ వ్యక్తిగత అభివృద్ధి కోసం పాకులాడారని ఆరోపించారు. సనాతన ధర్మం ఉనికిని కాంగ్రెస్ ప్రశ్నించిందని మండిపడ్డారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభాగ్యం కోసం తాము పోరాడుతున్నామని యోగి చెప్పుకొచ్చారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపు ఇచ్చారు.



## న్యూఢిల్లీ-దర్భంగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు..

**- రైలు నుంచి దూకిన ప్రయాణికులు**

**టీ మీడియా, నవంబర్ 15, లక్నో:**

న్యూఢిల్లీ నుంచి బీహర్‌లోని దర్భంగా వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. గమనించిన కొందరు ప్రయాణాకులు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు రైలు నుంచి కిందకు దూకారు. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ-దర్భంగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని స్లీపర్ కోచ్ నుంచి పొగలు రావడాన్ని సరాయ్ భూపత్ స్టేషన్ మాస్టర్ గమనించారు. వెంటనే లోకోపైలట్‌ను అలెర్ట్ చేసి రైలును ఆపించారు. ఆ కోచ్‌లో మంటలు చెలరేగడంతో అందులోని ప్రయాణికులు కిందకు దూకారు. కాగా, సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. కాలిన కంపార్ట్‌మెంట్‌లను వేరు చేసిన తర్వాత ఆ రైలు ముందుకు కదిలింది. అయితే మంటలు రాజుకున్న స్లీపర్ కోచ్‌లో చాలా మంది ప్రయాణికులు ఉన్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మరో రెండు కోచ్‌లకు ఇవి వ్యాపించినట్లు చెప్పారు. అగ్నిప్రమాదానికి కారణం ఏమిటన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఘోర ప్రమాదం.. లోయలో పడిన బస్సు..

**- 30 మంది మృతి**

**టీ మీడియా, నవంబర్ 15, జమ్మూ కశ్మీర్ :**



జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. దోడా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. బటోట్-కిష్త్వార్ జాతీయ రహదారిపై ట్రుంగల్-అస్సార్ సమీపంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు జమ్మూ డివిజన్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. బస్సు రోడ్డుపై నుంచి 300 అడుగుల లోతులో పడిపోయినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 55 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 25 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఘటనలో తీవ్రంగా గాయపడినవారిని దోడా, కిష్త్వార్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు గాయపడిన వారిని తరలించేందుకు హెలికాప్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు.

## కానిస్టేబుల్ కు ఎంపికైన యువతిని సన్మానించిన జడ్పిటిసి

**- అడ్డాకుల జడ్పీటీసీ ఎన్.రాజశేఖర్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 15, అడ్డాకుల:** దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకుల మండల కేంద్రం అసెంబ్లీ కాలనీకి చెందిన శివలీల, ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో ఎంపికైన యువతి ని వారి స్వగృహానికి వెళ్లి శివలీల ను అభినందించి శాలువాతో సత్కరించిన మండల జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి. ఆమె తండ్రి బలరాం యాదవ్ అనారోగ్యము ( పెరాలసిస్ ) ఇబ్బందులు ఎదుర్కొంటున్న, ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల రైతు బంద్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరి, కొంగల భాస్కర్ గౌడ్(శాఖపురు), మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ షిఫా హాస్పిటల్‌లోకి ఎంటరైన ఇజ్రాయిల్ దళాలు

**టీ మీడియా, నవంబర్ 15, గాజా సిటీ:**
హమాస్ ఉగ్రవాదులను వెంటాడుతున్న ఇజ్రాయిల్ రక్షణ దళాలు.. ప్రస్తుతం గాజాలో ఉన్న ప్రధాన అల్ షిఫా ఆస్పత్రిలోకి ఎంటరయ్యారు. మరుభూమిగా మారిన ఆ హాస్పిటల్‌ను హమాస్ ఉగ్రవాదుల చెర నుంచి విముక్తి చేసే లక్ష్యంతో ఐడీఎఫ్ ముందుకు వెళ్తోంది. స్థానిక ప్రజల్ని ఆస్పత్రిలో బందీలుగా చేసిన హమాస్‌పై ఐడీఎఫ్ అటాక్ చేస్తోంది. హాస్పిటల్‌లో ఉన్న హమాస్ ఉగ్రవాదులందరూ లొంగిపోవాలని ఐడీఎఫ్ ఒక ప్రకటన కూడా జారీ చేసింది. అల్ షిఫా ఆస్పత్రిలోని ఓ ప్రదేశంలో హమాస్ ఉగ్రవాదులతో ఇజ్రాయిల్ దళాలు పోరాడుతున్నట్లు మిలిటరీ ఓ ప్రకటనలో చెప్పింది. ఇక్కడ నుంచే ఓ కమాండ్ సెంటర్‌ను ఆ ఉగ్రవాదులు నడుపుతున్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. రోగులకు హాని జరగకుండా, మెడికల్ స్టాఫ్, పౌరులకు ఏమీ కాకుండా ఉగ్రవాదులను తరిమివేయనున్నట్లు ఇజ్రాయిల్ దళాలు వెల్లడించాయి.

## ప్రియాంక, కేజ్రీవాల్‌లకు ఈసీ నోటీసులు

**టీ మీడియా, నవంబర్ 15, న్యూఢిల్లీ :**
ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వరంగ సంస్థలను మోదీ సర్కారు ప్రైవేటుపరం చేసిందనీ, భెల్ సంస్థను పారిశ్రామిక మిత్రులకు కట్టబెట్టిందని ఇటీవల మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీ ఆరోపణలు చేశారు. అయితే ప్రియాంకా మోదీపై నిరాధార ఆరోపణలు చేసినట్లు ఈసీకి బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఆమె చేసినవి తప్పుడు ఆరోపణలు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గురువారం రాత్రి 8 గంటల్లో ఆమె వివరణ ఇవ్వాలంటూ ఈసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## గన్‌తో కాల్చుకుని జవాన్ ఆత్మహత్య

**టీ మీడియా, నవంబర్ 15, హైదరాబాద్ :**
ఓ జవాన్ గన్?తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద సంఘటన హైదరాబాద్ లంగర్?హౌస్? పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పంజాబ్ రాష్ట్రానికి చెందిన రాజిందర్ అనే జవాన్ బుధవారం ఉదయం గన్?తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి.. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కేసీఆర్ పాలనతో తెలంగాణ దేశంలోనే నెంబర్ 1 గా నిలిచింది

**మంత్రి హరీశ్‌రావు**




**టీ మీడియా, నవంబర్ 15, హైదరాబాద్:**
సీఎం కేసీఆర్ పాలనతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1 స్థాయికి చేరిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తాము రాష్ట్ర సాధన కోసం ఎంత నిజాయితీగా పనిచేశామో, రాష్ట్ర సాధన అనంతరం అభివృద్ధి పనుల్లో కూడా అంతే నిజాయితీతో పని చేస్తున్నామని ఆయన చెప్పారు. బుధవారం ఉదయం టీయూడబ్ల్యూజే బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణాలతో సమానంగా పల్లెలను కూడా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఒకప్పుడు ప్రజలు పల్లెల నుంచి పట్టణాలకు వలస పోతే ఇప్పుడు పట్టణాల నుంచి పల్లెలకు వలస పోతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రాజీలేని పాలన కొనసాగిస్తున్నారని, ఆయన పాలనా దక్షతతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ 1గా కొనసాగుతున్నదని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కేంద్రం ఇచ్చే పల్లె, పట్టణ ప్రగతి అవార్డుల్లో కూడా తెలంగాణ రాష్ట్రమే ఎక్కువ అవార్డులను దక్కించుకుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమంలో మనం దేశంలోనే నెంబర్ 1 అన్నారు. కేసీఆర్ విజన్ వల్లనే రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించగలిగామని చెప్పారు. తాము మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను 90 శాతం అమలుపర్చామని, మరికొన్ని మ్యానిఫెస్టోలో పెట్టని పనులు కూడా చేశామని మంత్రి తెలిపారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతుబీమా పథకాలు మ్యానిఫెస్టోలో లేవని చెప్పారు. సీఎం కేసీఆర్ రైతుబంధు పథకం సృష్టికర్త అని మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. కేసీఆర్ నేతృత్వంలో తమ ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనిచేసిందని చెప్పారు. మిషన్ కాకతీయతో గ్రామాల్లో చెరువులకు జలకళ వచ్చిందని, రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్తగా 6 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని మంత్రి తెలిపారు. 90 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. దేశంలో వచ్చే ప్రతి మూడు ఐటీ ఉద్యోగాల్లో ఒకటి మన దగ్గరే ఉన్నదన్నారు. ప్రైవేటు రంగంలోనూ 24 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు.

## రైతుబంధు రాజ్యం కావాలా.. రాబందుల రాజ్యం కావాలా..?

**- మంత్రి సబిత**



**టీ మీడియా, నవంబర్ 15, రంగారెడ్డి :**
రైతుబంధు రాజ్యం కావాలా.. రాబందుల రాజ్యం కావాలా తేల్చుకోవాలని మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బంజరుగడ్డ తండా, దావుదు గూడ తండా, పెద్దమ్మ తండాలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అడుగడుగున జననీరాజనంతో ఘన స్వాగతం పలికారు. భారీగా హాజరైన తండావాసులు మేమంతా మీతోనే.. మీకు అండగా ఉంటామని ముక్తకంఠంతో తండావాసులు పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ూ% తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే అది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంతోనే అన్ని రంగాలను అభివృద్ధి పరుచుకుంటూ ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరొకసారి ఆశీర్వదించి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గం గడిచిన నాలుగున్నర సంవత్సరాల కిందట ఎట్లా ఉండే ప్రస్తుతం ఇప్పుడు ఎట్లా ఉంది అభివృద్ధి చేశానన్నారు. మరింత అభివృద్ధి కోసం మీ సబితమ్మను ఆశీర్వదించి మరొకసారి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నామని, మరింత అభివృద్ధి కోసం మరొకసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి దీవించవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న సినీ నటి హన్సిక

**టీ మీడియా, నవంబర్ 15, విజయవాడ:**



ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను సినీ నటి హన్సిక బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన హన్సికకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. హన్సికకు అమ్మవారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. దర్శనానంతరం హన్సిక మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గాజుల అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. "మై నేమ్ ఇస్ శృతి మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడ వచ్చాను. నవంబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్‌గా నా చిత్రం రిలీజ్ కానుంది. ప్రేక్షకులందరూ నా చిత్రాన్ని ఆదరించాలని అమ్మవారిని కోరుకున్నాను" అని హన్సిక తెలిపారు.

# సంక్రాంతికి గంగిరెద్దులోలె ఓట్లప్పుడు కాంగ్రెస్, బీజేపోళ్లు వస్తరు..

**- వాళ్ల మాటలు నమ్మొద్దు**

**- మంత్రి కేటీఆర్**




**టీ మీడియా, నవంబర్ 15, వేములవాడ:**
కాంగ్రెస్, బీజేపీ నేతలు అన్నివేళల ప్రజల మధ్య కనిపించరని, ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఓట్ల కోసం గంగిరెద్దులోలె వస్తరని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. అట్ల వచ్చే కాంగ్రెస్, బీజేపోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ బుధవారం కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, మరోసారి గెలిపిస్తే మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా కొత్తగా మరో నాలుగైదు అద్భుతమైన సంక్షేమ పథకాలను తీసుకురాబోతున్నామని చెప్పారు. 'సభకు చాలా పెద్ద ఎత్తున మా ఆడబిడ్డలు వచ్చిండ్రు. మీ దీవెనలు ఉంటే, ముఖ్యంగా ఆడబిడ్డల దీవెనలు ఉంటే కేసీఆర్ తప్పకుండా మూడోసారి ముఖ్యమంత్రి అయితరు. సభకు వచ్చిన మీ అందరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఎన్నికలు వచ్చినప్పుడల్లా సంక్రాంతికి గంగిరెద్దులు వచ్చినట్లు కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు వస్తరు. ఇప్పుడు కూడా వాళ్లు కాకిరిబీకిరి లొల్లివెట్టుకుంట తిరుగుతున్నరు. మీరు వాళ్ల మాటలు నమ్మొద్దు. బాగా ఆలోచించి మనకు ఎవరు మంచి చేసిండ్రు..? ఇంకా ఎవరు మంచి చేయగలుగుతరు..? అని ఆలోచించి ఓటేయండి' అని మంత్రి కేటీఆర్ సూచించారు. 'ఆడబిడ్డ పెండ్లి చేయాల్నంటే ఎన్ని ఆలోచించి చేస్తమో.. ఓటేసేటప్పుడు కూడా అట్లనే ఆలోచన చేయాలె. తెలంగాణ 2014లో ఎట్లుండో.. ఇప్పుడు ఎట్లుందో ఆలోచించాలె. ఆనాడు రూ.200 పెన్షన్ ఉండె. ఇయ్యాల రూ.2 వేల పెన్షన్ అయ్యింది. నాడు 29 లక్షల మందికి పెన్షన్ వస్తుండె. నేడు 46 లక్షల మందికి పెన్షన్ వస్తున్నది. వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్లలో చాలా మంది ఆడబిడ్డలు బీడీలు చుట్టి ఉపాధి పొందుతున్నరు. గతంలో ఏ పాలకుడన్నా బీడీ కార్మికులైన ఆడబిడ్డల గురించి పట్టించుకున్నడా..? ఇప్పుడు కేసీఆర్ రూ.2 వేల పెన్షన్ ఇస్తున్నడు. 2014 కటాఫ్ పెట్టడంతోటి ఆ తర్వాత బీడీ కార్మికులు అయినోళ్లకు పెన్షన్ వస్తలేదు. ఈ ఎన్నికలు అయినంక కొత్త బీడీ కార్మికులకు కూడా బరాబర్ పెన్షన్ ఇస్తం. 4.5 లక్షల మంది పెన్షన్ ఇచ్చుకుంట, ఇంకో 40, 50 వేల మందికి ఇచ్చుడు కష్టమేం గాదు. ఊర్లల్ల పెన్షన్‌లు రానోళు గూడా కొంత మంది ఉన్నరు. కొత్తగా రేషన్ కార్డులు కావాల్సినోళ్లు ఉంటరు. అర్హులైన అందరూ దరఖాస్తులు పెట్టుండ్రి. డిసెంబర్ 3 తర్వాత అందరికీ పెన్షన్‌లు, రేషన్ కార్డులు ఇస్తం. నేనే బాధ్యత తీసుకుంటా' అని మంత్రి హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయుడా మేలుకో

**- ప్రత్యేక మేనిఫెస్టో ఉపాధ్యాయులకు అవసరం**



**టీ మీడియా, నవంబర్ 15, గోదావరిఖని :**
రామగుండం లో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పైన, ఎన్నికలవేళ రాజకీయ ప్రలోభాలకు, సభలకు సమావేశాలకు ఆసక్తి చూపకుండా గడిచిన తమ జీవితాలలో కోల్పోయిన ఎన్నో అవకాశాలను, ఆర్థిక ఇబ్బందులను, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఉపాధ్యాయ సమస్యలను గుర్తు చేసుకుని ముందు చూపుతో అడుగులు వేయాలని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె యస్ నందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తను మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వృత్తిపరంగా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని చాలీచాలని వేతనాలతో తమ జీవితాలను అతి కష్టంగా నెట్టుకు వస్తున్నారని కరోనా కారణంగా కుటుంబ భారం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ దిక్కుతోచని స్థితిలో వృత్తిని కొనసాగించడంలో ఎలాంటి తృప్తి లేకుండా ఉపాధ్యాయుల జీవితాల్లో చీకటి చాయలు అలముకున్నాయని గుర్తు చేసుకోవడం జరిగింది, అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తిలో భద్రత విషయంలో కానీ,వేతనాల విషయంలో కానీ, వారి ఆరోగ్య పరిస్థితుల విషయంలో కానీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పిల్లల చదువుల విషయంలో కానీ,ఎలాంటి ఇన్సూరెన్స్ లేకుండా వారు అనారోగ్య పరిస్థితుల్లో బాధపడుతున్నప్పుడు సరైన సమయానికి ఆర్థిక సహాయం అందకుండా ఎన్నో విషయాల్లో ఉపాధ్యాయులు అసంతృప్తిగా తమ జీవితాలను నెట్టుకు వస్తున్నారని సమావేశంలో గుర్తు చేసుకోవడం జరిగింది.వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్ రావ్ మాట్లాడుతూ... ఎన్నికలవేళ సభలు సమావేశాలు అంటూ కేవలం ఎన్నికలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని వారి స్వలాభం కోసం మాత్రమే నిర్వహిస్తున్నారు, ఇప్పటివరకు ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎలాంటి పూర్తి సహాయము సంతృప్తికరమైన సహాయము ఏనాడూ నోచుకోలేదు, ప్రభుత్వం దృష్టికి పలు నాయకుల దృష్టికి పలుసార్లు ఉపాధ్యాయుల సమస్యలు తీసుకువెళ్లినప్పటికీ కూడా పరిష్కరిస్తాము అంటూ హామీలు ఇవ్వడమే కానీ, అమలు చేయడానికి మాత్రం గెలిచిన తర్వాత సమయం ఇవ్వడం లేదు. కావున ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా సభలో సమావేశాలకు వెళ్లినప్పుడు మీ జీవితాలలో వెలుగులు నింపడానికి ఆ సమావేశాలు ఆ సభలు ఎంతవరకు మేలు చేశాయని గుర్తుచేసుకొని ముందడుగు వేయాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేయడంతో పాటు ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యాయుల పట్ల వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నదని తెలియజేస్తూ కొంత సమయం గడిచినప్పటికీ కూడా అసోసియేషన్ సాధ్యమైనంతవరకు ఉపాధ్యాయుల యొక్క జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుంటుంది. ఈ సందర్భంగా తెలియజేస్తూ జరిగిన ఈ సమావేశంలో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కె.ఎస్ నందు, వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణరావు,ట్రెజరర్ సంతోషి.కె. ఉపాధ్యక్షురాలు సమీనా,రజనీ, ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రామగుండం మండల అనుబంధ కమిటీ అధ్యక్షుడు నారాయణ రావు, వివిధ పాఠశాలకు సంబంధించిన పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుమ్ములేసిన గోపాల్ పేట ప్రజలు

**టీ మీడియా, నవంబర్ 15, రేవల్లి :** మంగళ హారతులు, డప్పు వాయిద్యాలు, మహిళల చిందులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేఘా రెడ్డికి భారీగా స్వాగతం పలికిన గోపాల్పేట మండల ప్రజలు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మేఘారెడ్డి గోపాల్పేట మండలం రేవల్లి మండలం ఏదుల మండలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గోపాల్పేట మండల కేంద్రానికి చేరుకున్న ఆయనకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను చూసి మహిళలే ఆనందోత్సవాలతో నృత్యాలు చేయడం గమనార్హం తెలంగాణ పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం మంత్రులు ఎమ్మెల్యే మాత్రమే వారి సొంత అభివృద్ధి చేసుకున్నారని ప్రజలను విస్మరించారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరుతుందని అందుకు సంబంధించి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఫైళ్లపై మొదటి సంతకం చేస్తారని దాదాపు 20 సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడే కెనాల్ లు తవ్వారని కేవలం శిల్ల మలిపి పంచ కట్టుకున్నంత మాత్రాన ఎవరు కూడా రాజశేఖర్ రెడ్డిలా ఉండలేరని ఆయన అన్నారు. తనను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంటి ముందు పెద్ద జీతగాడిలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి దాదాపు 200కు పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారిలో మాజీ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కార్యకర్తలు యూత్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివన్న, ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు, ఆర్ టి ఐ చైర్మన్ మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, పోల్కే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, నెంబర్ వెంకటయ్య వార్డ్ మెంబర్ వెంకటయ్య, బైక్ మెకానిక్ శంకర్, కిషోర్, ఉప్పరి యాదగిరి, నరేందర్, జగన్ గోపాల్పేట మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మేఘా రెడ్డికి బ్రహ్మరథం పట్టిన రేవల్లి మండల ప్రజలు

**టీ మీడియా, నవంబర్ 15, రేవల్లి :**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రేవల్లి మండలంలో ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి తుడిమేగా రెడ్డి గారికి రేవల్లి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు, ముఖ్య నాయకులందరూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రేవల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వస్తే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయన్నారు. రెండు లక్షల ఉద్యోగాలపై, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై మొదటి సంతకం చేస్తారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం 500 రూపాయలకే సిలిండర్ చదువుకునే విద్యార్థులకు స్కూటీల పంపిణీ.



రైతులకు 15వేల పంట పెట్టుబడి సహాయం, కౌలు రైతులకు 12 వేల పంట పెట్టుబడి సహాయం లాంటి అనేక పథకాలు అమలు అవుతాయని.. అమలు అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తలుపునూరు కేశంపేట గౌరీదేవిపల్లి రేవల్లి శానాయపల్లి, నాగపూర్, బండ రవిపాకుల, చెన్నారం, తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కాంగ్రెస్ నియోజకవర్గ నేత ఎమ్మెల్యే అభ్యర్థి తుడిమేగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఎంపీటీసీ అంజనమ్మ రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, చెన్నారం ఎంపిటిసి వల్లమ్మ శాంతయ్య, ఉమ్మడి గోపాల్పేట మండలం వైస్ ఎంపీపీ వెంకటేష్, పోల్కపహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, బందరావిపాకుల మాజీ సర్పంచ్ బాలస్వామి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ సింగిల్ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు

**- వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు**



**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :**
ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 15న నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాల్సి ఉండగా వి. రామకృష్ణ తండ్రి వి. బాలస్వామి స్వతంత్ర అభ్యర్థి( బుధవారం) వారి నామినేషన్ ను ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు తెలియజేశారు. తుది ఎన్నికల వరిలో 13 మంది అభ్యర్థులు నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు సూచించారు. వనపర్తి జిల్లా ఐ డి ఓ సి లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల బరిలో ఉన్న 13 మంది అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు సమావేశమై అభ్యర్థుల ముందు గుర్తింపు పొందని రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఎన్నికల గుర్తింపును వారు సూచించిన ప్రాధాన్యత ఆధారంగా ఖరారు చేశారు.



## హైవే పై ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**పెద్దమందడి ఎస్ఐ బి.హరి ప్రసాదు**

**టీ మీడియా, నవంబర్ 15, పెద్దమందడి:**
వనపర్తి జిల్లా ఎస్పి ఆదేశానూసారం రాబోయే 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పెద్దమందడి పోలీస్ పరిధిలో గల నేషనల్ హైవే బుగ్రవాగు స్టేజ్ దగ్గర ఏర్పాటు చేసిన, పోలీస్ చెక్ పోస్ట్ నిరంతరం సిబ్బంది, వాహనాలను అపి క్షుణంగా తనిఖీ చేశాకే వదిలివేస్తున్నారు. ఈ సందర్భంగా పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ బి.హరి ప్రసాద్ మాట్లాడుతు.. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా, పై అధికారుల అదేశానుసారం, ప్రయాణికులు రూ,50.000/- లకు మించి తీసుకెళ్ళారాదని, అలాగే మద్యం కూడా తీసుకెళ్ళారాధని, ఒకవేళ అధిక మొత్తం లో డబ్బులు తనిఖీ లో దొరికితే, సరైన ఆధారాలు చూపెట్టాలని ఎస్ఐ అన్నారు. భారీ మొత్తం లో నగదు తరలిస్తే సీజ్ చేసి, వెంటనే ఐటీ డిపార్ట్మెంట్ కు అప్పగించే విదంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.హరి ప్రసాద్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున, ప్రతి ఒక్కరు పోలీస్ సూచనలు తప్పకుండ పాటించాలని ఎస్ఐ. బి. హరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య( అగ్రికల్చర్ ఆఫీసర్), చెన్నయ్య (హెడ్ కానిస్టేబుల్), కె. శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్), నాయడు(పీసీ), శ్రీశైలం చారి(పీసీ), భాగ్యలక్ష్మి (హెచ్ జి), ఐ టీ బి పి సిబ్బంది పాలుగోన్నారు.



## చిత్తూరు జిల్లాలో వాహనం ఢీ కొని చిరుత మృతి

**టీ మీడియా, నవంబర్ 15, చిత్తూరు:**
ఏపీలో చిత్తూరు జిల్లాలో వాహనం ఢీ కొన్న ఘటనలో ఓ చిరుత రోడ్డు ప్రమాదంలో మఅతి చెందింది. జిల్లాలోని వి. కోట మండలం నాయకనేరి రహదారిపై రాత్రి రోడ్డును దాటుతున్న చిరుతను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆ చిరుత అక్కడికక్కడే మరణించింది. స్థానికులు గమనించి పోలీసు, అటవిశాఖ అధికారులకు సమాచారమివ్వగా సంఘటన స్థలానికి అధికారులు చేరుకున్నారు. చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. చిరుత మృతికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు అటవి శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా తిరుమల దర్శనానికి కాలినడకన వెళ్లే యాత్రికుల భద్రతకు టీటీడీ పలు చర్యలు తీసుకుంటుంది.రెండు రోజుల క్రితం అలిపిరి వద్ద మరోసారి చిరుత కనిపించడంతో యాత్రికులు భయాందోళనకు గురయ్యారు. చిరుత సంచారాన్ని టీటీడీ అధికారులకు సమాచారమందించడంతో సంబంధిత అధికారులు భద్రత చర్యలు చేపట్టారు. యాత్రికులను గుంపులుగా వెళ్లాలని సూచించారు.



## వెలటూర్ లో కాంగ్రెస్ ప్రచారం

**- గ్రామ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 15, పెద్దమందడి:**
పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామం లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఇట్టి ప్రచారానికి గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, అధ్యర్యంలో ప్రచారం, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వెయ్యాలని ఓటర్ లకు పిలుపునిచ్చారు. అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ లను తప్పకుండ, వెంటనే అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యాక్రమంలో ఆర్.జగదీశ్వర్ రెడ్డి(గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు), మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, రంగాపురం పెద్ద శ్రీనివాస్ రెడ్డి, నరాల విజయ్ కుమార్(డీలర్), డి. హంసువర్మ, మాజీ సర్పంచ్ కుర్వ బాలుచంద్రయ్య, డి.రమేష్, రాంచంద్రయ్య, పట్నం సత్యన్న, ముష్టి వెంకట రాములు, జివెల్. మహేశ్వర్ రెడ్డి, జివెల్. అనంతరెడ్డి, డి.వివేక్ సాగర్, వడ్డే శేఖర్, సాదిక్, బంగిసా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.



## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

**టీ మీడియా, నవంబర్ 15, వనపర్తి బ్యూరో :** కార్తీక మాసం కావటంతో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో కొలువైన మల్లికార్జున స్వామిని దర్శించుకున్నాము . తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, కావలి బాలస్వామి నాయుడు, ఎద్దుల రవి నాయుడు, నల్ల పోతుల ఎర్ర రవికుమార్, తరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో పూజింజగలగుతున్నాము. దయగల మారాజా నీ ఆశీర్వాదం బలమే లేకుంటే ఈరోజు నేను ఇలా ఉండగలనా, నీ నామస్మరణే నాకు శరణాగతి భోళా శంకర. మీకు నా తల్లి పార్వతి దేవికి, రాకుమారులు వినాయక స్వామి కుమారస్వామి లకు, నందీశ్వరుడు కైలాస పరివారమందరికి ఆహ్వానం పలుకుతున్నాను. ఒకసారి వచ్చి నా ఆతిథ్యం స్వీకరించండి మహాప్రభో నమో హర పార్వతి పతియే హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమఃశివాయ .

## కానిస్టేబుల్ కు ఎంపికైన యువతిని సన్మానించిన జడ్పిటిసి

**- అడ్డాకుల జడ్పీటీసీ ఎన్.రాజశేఖర్ రెడ్డి**

**టీ మీడియా, నవంబర్ 15, అడ్డాకుల:** దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకుల మండల కేంద్రం అసెంబ్లీ కాలనీకి చెందిన శివలీల, ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో ఎంపికైన యువతి ని వారి స్వగృహానికి వెళ్లి శివలీల ను అభినందించి శాలువాతో సత్కరించిన మండల జెడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి. ఆమె తండ్రి బలరాం యాదవ్ అనారోగ్యము ( పెరాలసిస్ ) ఇబ్బందులు ఎదుర్కొంటున్న, ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల రైతు బంద్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరీ, కొంగల భాస్కర్ గౌడ్(శాఖపురు), మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.